# మినీ అంగన్‌వాడీలకు మహర్దశ



కోతిరాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పాఠాలు చెబుతున్న టీచర్లు (ఫైల్)

- **కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ సర్కారు ఉత్తర్వులు**
- **జిల్లాలో 25 కేంద్రాల ఉన్నతీకరణ**
- **టీచర్లకు పెరుగనున్న వేతనం**
- **కొత్తగా ఆయాల నియామకానికి అవకాశం**

కలెక్టరేట్, అక్టోబర్ 7: జిల్లాలోని మినీ అంగన్‌వాడీలకు మహర్దశ పట్టనుంది. కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. జిల్లాలోని 25 మినీ కేంద్రాలు ఉన్నతీకరణ కానుండగా, ఆయా కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు పెరుగనున్నాయి. పుష్కర కాలానికి పైగా కొనసాగుతున్న మినీ అంగన్‌వాడీ కేంద్రాలు పెరిగిన జనాభా ప్రాతిపదికన, రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టిన కుటుంబ సర్వే ఆధారంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మినీ సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా మార్చుతూ ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో నాలుగు అంగన్‌వాడీ ప్రాజెక్టులు పనిచేస్తుండగా, వీటి పరిధిలో 777 కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో ప్రధాన కేంద్రాలు 752 ఉండగా, 25 మినీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో గంగాధర ప్రాజెక్టు పరిధిలో 4, హుజూరాబాద్ పరిధిలో 18, కరీంనగర్ రూరల్ పరిధిలో 3 మినీ కేంద్రాలు నడుస్తున్నాయి. గంగాధరలో మూడు, కరీంనగర్ రూరల్‌లో మూడు, హుజూరాబాద్‌లో ఎనిమిది కేంద్రాలను ఉన్నతీకరించాలంటూ నివేదిక పంపారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో, అంగన్‌వాడీ టీచర్లతో పాటు ఆయా కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. ఉన్నతీకరించిన కేంద్రాలకు కొత్తగా హెల్పర్ పోస్టును కూడా మంజూరు చేయనుండగా, ఇన్నాళ్లు ఒక్క అంగన్‌వాడీ టీచరే అన్నీ తానై నిర్వహించిన కేంద్రంలో ఇకనుంచి సహాయకురాలు రానుండడంతో, కేంద్రాలు మరింత పటిష్టంగా కొనసాగనున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే, టీచర్ల వేతనం కూడా పెరుగనున్నది. ప్రస్తుతం రూ.7,800 మాత్రమే ఉండగా, ఇకపై ప్రధాన కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లతో సమానంగా రూ.13,650 అందుకోనున్నారు. పుష్కర కాలం క్రితం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో తక్కువ జనాభా కలిగి ఉండడం, రెవెన్యూ గ్రామాలకు ఆవాసాలు దూరంగా ఉండడంతో, ఆయా చోట్ల ఉండే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు గ్రామాల్లో నిర్వహించే కేంద్రాలకు రాలేక పౌష్టికాహారానికి దూరమయ్యేవారు. అలాంటి వారి సౌలభ్యం కోసం ఆయాచోట్ల మినీ కేంద్రాలను స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది. అయితే, క్రమేపీ ఆయాప్రాంతాలు కూడా అభివృద్ధి చెంది ప్రధాన సెంటర్లకు దీటుగా పిల్లలు కేంద్రాలకు వస్తున్నారు. దీంతో, వాటిని కూడా ప్రధాన కేంద్రాలుగా ఉన్నతీకరించాలంటూ ప్రభుత్వానికి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది. దీనిని పరిశీలించిన ప్రభుత్వం ప్రధాన కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో ఉన్నతీకరించే సెంటర్ల రూపురేఖలు మారనున్నాయి. ప్రధాన కేంద్రాల్లో ఉండే అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యాబోధన, గర్భిణులు, బాలింతలకు పూర్తి స్థాయిలో సేవలందించేలా మారనున్నాయి.

# పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు



బూరుగుపల్లిలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- **ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**
- **గంగాధర మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభం**

గంగాధర, అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పులు వచ్చినట్లు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని బూరుగుపల్లి, కాసారం, తాడిజెర్రి, గర్శకుర్తి, ఒద్యారం, కాచిరెడ్డిపల్లి, కొండాయపల్లి, చెర్లపల్లి(ఆర్), ర్యాలపల్లి గ్రామాల్లో రూ.20 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ ప్రజా సంక్షేమ ప్రభుత్వమని తెలియజేయడానికి సంక్షేమ పథకాలే నిదర్శనమన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు హైదరాబాద్‌కు పరిమితమై చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వచ్చేవారని గుర్తు చేశారు. స్థానికుడినైన తాను నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పక్షాల మాటలను నమ్మవద్దని, బీఆర్‌ఎస్‌కే ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పుల్కం గంగన్న, వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, సర్పంచులు ఆముదాల వెంకటమ్మ, జోగు లక్ష్మీరాజం, వేముల దామోదర్, రామిడి కనకమ్మ, అలువాల నాగలక్ష్మి, ఎంపీటీసీలు అట్ల రాజిరెడ్డి, ద్యావ మధుసూదన్‌రెడ్డి, తడిగొప్పుల రజిత, కోలపురం లక్ష్మణ్, నాయకులు దూలం శంకర్‌గౌడ్, వంగల మల్లికార్జున్, ఆముదాల రమణారెడ్డి, రామిడి సురేందర్, రేండ్ల శ్రీనివాస్, బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, రమేశ్, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



గంగాధర: గట్టుభూత్కూర్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజేందర్‌రెడ్డి



గంగాధర: కోట్లనర్సింహులపల్లిలో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కవిత

# బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

గంగాధర, అక్టోబర్ 7: మండలంలోని గట్టుభూత్కూర్, కోట్లనర్సింహులపల్లి, సర్వారెడ్డిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం సరఫరా చేసిన బతుకమ్మ చీరెలను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు శనివారం మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ చీరెలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాగా, ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కంకణాల విజేందర్‌రెడ్డి, తోట కవిత, చిలుముల మంజుల, నాయకులు తోట మల్లారెడ్డి, చిలుముల రమేశ్, దుబ్బాసి బుచ్చయ్య, రేగుల తిరుపతి, శబ్బీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 7: మండలంలోని దుబ్బపల్లి, చామనపల్లి, చెర్లభూత్కూర్, ఫకీర్‌పేటలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బహ్దూర్‌ఖాన్‌పేట, చేగుర్తిలో సర్పంచులు తప్పట్ల భూమయ్య, చామనపల్లి అరుణ బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ఆర్ఐ రజినీకాంత్, కరీంనగర్ సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి రంగారెడ్డి, గంట శంకరయ్య, సర్పంచులు నందయ్య, బోగొండ లక్ష్మి, సిరిగిరి దుర్గా, దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, ఉపసర్పంచ్ గాండ్ల విజయ, వార్డుసభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



కరీంనగర్‌రూరల్: ఫకీర్‌పేటలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మయ్య



కరీంనగర్‌రూరల్: బహ్దూర్‌ఖాన్ పేటలో చీరెలు అందజేస్తున్న సర్పంచ్



గుండిలో కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న సర్పంచ్ మానస

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి సత్కారం

రామడుగు, అక్టోబర్ 7: గుండి గ్రామంలో గుమ్మడి స్వప్న, మ్యాకల మహేశ్, మానుపాటి పవన్ కానిస్టేబుల్‌గా, మడ్డి సాయికుమార్ ఆర్మీలో జవాన్ ఉద్యోగం సాధించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారిని సర్పంచ్ గుండి మానస–ప్రవీణ్ శాలువాలతో సత్కరించారు. అలాగే, లక్ష్మీపూర్ గ్రామంలో జాడి కవిత, గడ్డం సాయితేజ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించగా, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిలుముల రజిత–ప్రభాకర్ శాలువాలతో సత్కరించారు. గుండిలో ఉప సర్పంచ్ మేడి శ్రీనివాస్, వార్డు సభ్యులు మేడి మహేశ్, పారునంది కొమురయ్య, గ్రామస్తులు రంగు రాములు, మాధవాచారి, మ్యాకల కొమురయ్య, సోహైల్, జలపతి, పొన్నం పరశురాం, బండారి శ్రీనివాస్, భూమయ్య, రాజయ్య, శ్రీనివాస్, స్వామి, లచ్చయ్య, లింగయ్య, బక్కయ్య, లక్ష్మీపూర్‌లో వార్డు సభ్యులు తోట నాగరాజు, ద్యావ బాపురెడ్డి, జాడి పద్మ, గ్రామస్తులు గాదె శ్రీనివాస్, రాజేశ్, శ్రీనివాస్, నరేశ్ పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న సర్కారు



యూత్ సభ్యులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న సర్పంచ్ మంజుల

గంగాధర, అక్టోబర్ 7: గ్రామీణ క్రీడలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సర్పంచ్ చిలుముల మంజుల అన్నారు. సర్వారెడ్డిపల్లిలో యూత్ సభ్యులకు ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా సామగ్రిని శనివారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువతను సెల్‌ఫోన్ నుంచి దూరం చేసి క్రీడల వైపు మళ్లించడానికి ప్రభుత్వం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను నిర్మించడంతో పాటు క్రీడలకు అవసరమైన సామగ్రిని అందజేస్తోందన్నారు. యువత క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకులు చిలుముల రమేశ్, దుబ్బాసి బుచ్చయ్య, రేగుల తిరుపతి, ఎండీ శబ్బీర్, యువకులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

విద్యానగర్, అక్టోబర్ 7: భారతీయ తపాల శాఖ కరీంనగర్ డివిజన్ పరిధిలో కమీషన్ బేసిస్‌తో తపాలా జీవిత బీమా పాలసీలు సేకరించేందుకు ఏజెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై, 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న కరీంనగర్ డివిజన్‌కు చెందిన నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తులను కరీంనగర్ డివిజన్ ఆఫీస్‌లో ఈనెల 25వ తేదీలోగా అందజేయాలన్నారు. ఎంపిక చేసిన అభ్యర్థులు స్టడీ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. ఏజెంట్లుగా నియమితులైన వారు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు పీఎల్ఐ డెవలప్‌మెంట్ ఆఫీసర్ వంగల దిలీప్ సెల్ నంబర్ 94907 83275లో సంప్రదించాలని సూచించారు.